




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 5 మే 2025

# కులగణనను దేశవ్యాప్తంగా అమలు చేసే దిశగా కేంద్రం
## : మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేసిన కులగణనను దేశవ్యాప్తంగా అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డిలో ఆదివారం జరిగిన డిసిసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసింది. దీనివల్ల కేంద్రం కూడా ఈ దిశగా ఆలోచించాల్సి వచ్చింది" అన్నారు.మంత్రివర్యులు వ్యాఖ్యానిస్తూ, ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు సమాన ప్రతినిధ్యం కలగాలంటే కుల గణన అనివార్యమని స్పష్టం చేశారు. ఇది డేటా ఆధారిత పాలనకు దారితీయనుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ లో గ్రూపులు సహజమని, అయితే తామందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.డిసిసి సమావేశానికి హాజరైన పలువురు నేతలు, కార్యకర్తలు మంత్రికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పఠాన్‌చెరు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధుమాజీమంత్రి చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు
## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

- పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక
- ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో రాజకీయ జోక్యం లేదు
- గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి
- అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవు

మిగతా 4లో



# ప్రభుత్వ భూమిలో ప్లాట్ల విక్రయాలు

- అధికారుల అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లు
- పట్టించుకోని మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం

: జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి


- రిజిస్ట్రేషన్ లను వెంటనే నిలిపివేయాలి
- మున్సిపల్ ఆదాయానికి గండి

మిగతా 5లో





# 117 పోస్టులకు 3,110 దరఖాస్తులు
## సంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెల్లడి



**సంగారెడ్డి, మేజర్ న్యూస్.....** సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్ఓ) శాఖలో వివిధ కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి గాను విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అభ్యర్థుల నుంచి విస్తృత స్పందన లభించింది. 117 పోస్టులకు గాను మొత్తం 3,110 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి ఆదివారం తెలిపారు.

విభాగాల వారీగా దరఖాస్తుల వివరాలు ఇవీ:
పీడియాట్రిక్ విభాగానికి 5 దరఖాస్తులు.స్టాఫ్ నర్స్ పోస్టుకు 1 దరఖాస్తు.ఎంఎస్సీ నర్సింగ్‌కు 12.మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టులకు 295
జిల్లా కార్యక్రమ సమన్వయకర్తలకు (డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్) 53 .సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ పోస్టులకు 36.హెల్త్ విసిటర్ (హెచ్‌వి)లకు 32.ఫార్మసిస్ట్ పోస్టులకు 302 దరఖాస్తులు అందాయని ఆమె పేర్కొన్నారు.ఎక్కువ మంది అభ్యర్థులు తమ అర్హతలు, అంచనాలతో దరఖాస్తు చేయడం గమనార్హం. త్వరలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తయిన అనంతరం ఎంపిక ప్రక్రియ చేపడతామని డాక్టర్ గాయత్రీ దేవి తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన రాజీవ్ పార్క్

**-సమస్యలతో కొట్టుమిట్టు లాడుతున్న రాజీవ్ పార్క్. - రాజీవ్ పార్కుకు మరమ్మత్తులు నిర్వహించాలి.**
**- ఆట వస్తువులు జంగు పట్టిన పట్టించుకోని అధికారులు.- పార్కు బాగా లేక ఇబ్బంది పడుతున్న వాకర్స్.**
**- సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ పార్కులో పర్యటన**



సంగారెడ్డి మేజర్ న్యూస్......సమస్యలతో కొట్టుమిట్టు లాడుతున్న రాజీవ్ పార్క్ మరమ్మత్తులు నిర్వహించాలి ఆట వస్తువులు జంగు పట్టిన పట్టించుకోని అధికారులు పార్కు బాగా లేక ఇబ్బంది పడుతున్న వాకర్స్ అని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న రాజీవ్ పార్కు ను పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఉన్న రాజీవ్ పార్కులు గత 10 సంవత్సరాల నుండి మరమ్మతులు నిర్వహించకుండా ఎక్కడే సిన గొంగడి అక్కడనే ఉందని అన్నారు పేరుకు రాజీవ్ పార్కు కానీ అక్కడ సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు ఉదయం లేవగానే సంగారెడ్డి ప్రజలకు వాకింగ్ వెళ్లడానికి అవకాశం ఉండేది కానీ ఇక్కడ పార్కు బాగా లేనందున వాకర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవరిస్తున్నారని అన్నారు ప్రభుత్వాలు మారిన రాజీవ్ పార్కు మరమ్మత్తులు నిర్వహించలేకపోవడం దారుణం అని అన్నారు సంగారెడ్డి పట్టణంలో అనేక పార్కులు ఉన్న ప్రజలకు ఉపయోగంలో లేకుండా పోయాయని అన్నారు పార్కులో ఆట వస్తువులన్నీ జంగు పట్టి పనికిరాకుండా పోయిన అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు. ప్రజా ప్రతినిధులకు పట్టింపు లేదు. ప్రజలకు ఉపయోగపడాల్సిన వస్తువులన్నీ ఎక్కడ పడ్డ వస్తువులు అక్కడే ఉన్నాయని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఉపయోగపడే రాజీవ్ పార్కుకు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యాలు బాగు చేయాలని అన్నారు ఉదయం సాయంత్రం ఆడుకోవడానికి పిల్లలు పార్కుకు వెళ్తారు కానీ ఇక్కడ వస్తువులన్నీ పనికి రాకుండా పోవడంతో పిల్లలు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు మంచినీళ్ళ,మూత్రశాలలో మరుగుదొడ్లు, లేక ఇబ్బందులు పడుతున్నారు జిమ్ము వస్తువులన్నీ జంగు బట్టి పోయాయని అన్నారు అక్కడ చెత్తచెదారంతో పార్కు నిండిందని అన్నారు వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి మరమ్మత్తులు నిర్వహించాలని ఆయన అన్నారు లేకపోతే పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హనుమంతు, శ్రీనివాస్ గౌడ్, శివ, విట్టల్,శ్రీనివాస్ దత్తు,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎంపికైన

**లబ్ధిదారుల పత్రాలను పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్**



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ వివిధ గ్రామాలలో రాజీవ్ యువ వికాస్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల పత్రాలను శనివారం పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుడు అర్హుడా కాదా అర్హుడి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పత్రాలను వాళ్ల జీవనం ఎలా కొనసాగిస్తున్నారు వాళ్ళు పెట్టుకున్న అప్లికేషన్ స్కీం కి ఆ లబ్ధిదారుడు అర్హుడా కాదా అర్హుడి ఐతే ఆ స్కీమ్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తాడా ఆ స్కీమ్ కు ఆయన ధనవంతుడా టాక్టర్స్ బిల్డింగ్స్ ఉన్నవారా లేదా పేదవాడ ఉంటే పూరిగుడిసెన బిజినెస్ పెట్టుకుంటాడా లేదా అని గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు చేసుకొని అర్హులైన లబ్ధిదారులను వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించడం జరిగింది అలాగే మళ్లీ మండల స్థాయి-ంలో పరిశీలించడం ఉంటుందని వారు చెప్పడం జరిగింది అలాగే బ్యాంకు ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీ ఓ శ్రీనివాస్ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని చల్లగిద్ద తండాకు చెందిన శ్రీలేఖ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 18,000 రూపాయల చెక్కును ఆదివారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కిషన్, గణపతి, జైపాల్ దన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

## -మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను చంపడం దారుణం

## -ఆదివాసీల హత్యలను ఖండించిన నారాయణరావుపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన ఆదివాసి బిడ్డలను పొట్టన పెట్టుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, ఆ హత్యా కాండను వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ నారాయణరావుపేట మండల అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ నిలిపివేయాలని కోరుతూ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల నాయకులు కుంభాల ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శాతరాజుపల్లి ఆంజనేయులు లతో కలిసి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో బార్డర్లో ఉండాల్సిన సైనికులను దండకారణ్యంలోకి తీసుకువచ్చి, అమాయకులైన ఆదివాసి బిడ్డలను మావోయిస్టుల పేరుతో మట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో విలువైన భూములను హస్తగతం చేసుకునేందుకే కేంద్రం ఈ దుశ్చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. ఛత్తీస్ ఘడ్ ఎన్నికల ముందు ఆదివాసులకు రక్షణగా నిలబడతానని హామీ ఇచ్చి, ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత వారిపైనే దండయాత్ర చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే వారితో శాంతియుతంగా చర్చలు జరిపి, జనజీవన స్రవంతిలో వారు కలిసేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు,పార్టీ నాయకులు మునిగేల కిష్టయ్య, రత్నాకర్ రెడ్డి, భాను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కొండాపూర్ మేజర్ న్యూస్ :- విద్యార్థులు ఒకే పాఠశాలలో చదువుకొని నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో పనిచేసుకుంటున్న వారంతా 21 ఏళ్ల తర్వాత తమ పాఠశాలలో కలుసుకొని ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తమ పాఠశాలలో తమకు చదువు ఆటలు సంస్కారాలు నేర్పిన గురువులు భాస్కర్, రమేష్, బసవరాజ్, ఇనాయత్ హాలి, మల్లికార్జున్, విజయ్ సింగ్, సుబ్బారావు, భాగ్యలక్ష్మి, గురువులకు మర్యాదపూర్వకంగా గౌరవంతో మేమంట్లో, పూలమాల శాలువలతో గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూర్తిస్థాయిలో పాల్గొని ఆత్మీయ సమ్మేళన విజయవంతం చేశారు.

# నకిలీ అర్సి ఆధార్ పాన్ కార్డులు తయారు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**: దుబ్బాక ఎస్ ఐ గంగా రాజు - చిప్ లతో కూడిన కార్డులతో నకిలీ ఆర్సి**

దుబ్బాక మేజర్ న్యూస్: కంప్యూటర్ టెక్నాలజీ సహాయంతో ఒరిజినల్ కార్డు లను పోలిన నకిలీ ఆర్సి ఆధార్ పాన్ కార్డులను తయారు చేస్తున్న కంప్యూటర్ నిర్వాహకునిపై కేసు నమోదు చేసిన ఘటన దుబ్బాక పట్టణంలో చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.దుబ్బాక పట్టణంలోని బాలాజీ జిరాక్స్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్న సిరిమల్లె వేణుగోపాల్ అనే వ్యక్తి సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో కార్డుదారుల అవసరాలకు అనుగుణంగా జిరాక్స్ ఆర్సీలను చిప్ గల కార్డులపై ప్రింట్ చేసి ఒరిజినల్ కార్డులను పోలిన విధంగా నకిలీ కార్డులను తయారు చేస్తున్నాడు. దానితోపాటు పాన్ కార్డులు ఆధార్ కార్డులు ఇతర ఐడెంటిటీ కార్డులను కంప్యూటర్ కలర్ ప్రింటర్ సహాయంతో స్కాన్ చేసి టెక్నాలజీ ఉపయోగించి నకిలీ కార్డులను ఒరిజినల్ కార్డులుగా తయారు చేయడం ద్వారా కార్డుదారులు మోసపూరిత చర్యలకు పాల్పడే విధంగా ప్రోత్సహిస్తున్నాడు. దీంతో విశ్వసనీయ సమాచార అందుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ దుబ్బాక పోలీసులు అతని దుకాణంపై దాడి చేసి దుకాణంలో ఉన్న వివిధ నకిలీ కార్డులను కంప్యూటర్ కలర్ ప్రింటర్ను స్వాధీనం చేసుకొని దుబ్బాక పోలీస్ స్టేషన్కు తరలించారు. దుబ్బాక ఏఎస్ఐ సందాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిమల్లె వేణుగోపాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి సన్నిధిలో

## ప్రత్యేక పూజలు చేసిన ఐఏఎస్ అధికారి పార్ధసారథి



అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్పూర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి సన్నిధిలో ఆదివారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్ధసారథి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ ఈవో అర్చకులు ఘన స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పైడి ఎల్లారెడ్డి ,కసిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో పర్యటించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నరేంద్ర నగర్ కాలనీలో సమస్యలు చాలా ఉండటంతో ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి దగ్గరుండి కాలనీ సమస్యలను పరిష్కరించి ,కాలనీ ప్రజలకు భరోసా ఇచ్చారు. పాండురంగారెడ్డి మాట్లాడుతూ... అమీన్పూర్ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరుస్తానని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా నరేంద్ర నగర్ కాలనీలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని కాలనీ ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను అతి త్వరలోనే నెరవేరుస్తానని ఆయన అన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడు వి.ప్రతాప్ రెడ్డి

## : బొల్లారం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి - బొల్లారంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి 23'వ వర్ధంతి దినోత్సవం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మాజీ ఎంపీపీ స్వర్గీయ వి.ప్రతాప్ రెడ్డి 23'వ వర్ధంతి దినోత్సవాన్ని బొల్లారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. జ్యోతి థియేటర్ ముందు గల ఆయన విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... జిన్నారం మండల అభివృద్ధికి ప్రతాప్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. బొల్లారం అభివృద్ధిలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు. ఆయన ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకుడని కీర్తించారు. ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి,వి. విష్ణు వర్ధన్ రెడ్డి, ఎన్.ప్రతాప్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చంద్రయ్య, నర్సింహారాజు, మాజీ ఎంపీటీసీ రాజు, రవీందర్ రెడ్డి, బాసి రెడ్డి, వెంకటేష్, చక్రపాణి, సత్యనారాయణ, నరేందర్, రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, శ్రీనివాస్, శేఖర్, రాము, దిగంబర్, మధుకర్ రెడ్డి, నర్సింహా రాజు, నవీన్, కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీ వ్యాపార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సిద్ధిపేట,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో గాంధీ వ్యాపార సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కాముని నగేష్,ఉపాధ్యక్షులుగా తిరునహరి ప్రశాంత్,అంబడిపల్లి భాస్కర్లు,కోశాధికారిగా చేకూరి రాజు, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి నాగరాజు,సంయుక్త కార్యదర్శిగా,గౌరవ సలహా దారుగా పెండోట శ్రీనివాస్ చారి,కార్యవర్గ సభ్యులుగా కొండ బత్తిని కన్నయ్య,నిమ్మ కిష్టారెడ్డి,పెంటి ఆనంద్,ఎమ్.డి.హుస్సేన్, ఎస్.డి.వాజిద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరుసగా మూడవసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కాముని నగేష్ మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గాంధీ వ్యాపార సంఘం శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గత మూడు పర్యాయాలుగా తనకు ఇచ్చిన అవకాశాన్ని మమ్ము చేయకుండా గాంధీ వ్యాపార సంఘానికి సామాజిక సేవకై ముందు ఉండి పని చేశానని,భవిష్యత్తులో కూడా చేస్తానన్నారు. తాను మొదటిసారిగా అధ్యక భాధ్యతలు చేపట్టిన తర్వాత నాటి మంత్రి హరీష్ రావు సహకారంతో గాంధీ కూడలిలో గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఇప్పుడు ఆ కూడలికే సరికొత్త కళ వచ్చిందని అన్నారు. అలాగే వ్యాపార సంఘం అభివృద్ధికి,సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తానన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని బొప్పాయిపల్లి గ్రామంలో వోల్టేజ్ విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నామని నెలరోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన గ్రామ ప్రజలు నాయకులు,వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే విద్యుత్ అధికారులు బొబ్బాయిపల్లి గ్రామంలో 63 వోల్టేజ్ ట్రాన్స్ఫారం 14 పోల్స్ కేబుల్ బిగించారు. ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి నర్సారెడ్డి కొబ్బరికాయ కొట్టి నూతన ట్రాన్స్ఫారం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ

# సమిష్టి సహకారంతో కాలనీల అభివృద్ధి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి








రామచంద్రాపురం మేజర్ న్యూస్ : సమిష్టి సహకారంతో కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన పార్కును ఆయన ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యే జిఎంఆర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న పార్కు స్థల వివాదాన్ని పరిష్కరించి.. జిహెచ్ఎంసి నిధులతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం భవనం లో డైనింగ్ హాల్ ఏర్పాటుకు అతి త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, బల్దియ అధికారులు సురేష్, నరేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బొబ్బయపల్లి గ్రామలో వోల్టేజ్ విద్యుత్ సమస్యలు నూతన ట్రాన్స్ఫారం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

పనిచేస్తుందన్నారు. కుకునూరుపల్లి మండలం వివిధ గ్రామాల్లో 33 నూతన ట్రాన్స్ఫరాలు పనులు చేపట్టామనిఅన్నారు. బొబ్బాయిపల్లి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్లు అంగన్వాడి భవనం ఇతర అభివృద్ధి పనులను చేసుకుంటున్నాం,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అవసరం లేని అభివృద్ధి పనులు చేశారు. ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,వాసరి లింగారావు,రెడ్డమైన రవీందర్,మాజీ సర్పంచ్ ఐలం శివ,కందూరి ఐలయ్య,ఋషి,మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్,తూం మహేందర్,సిర్వోజి నరసింహచారి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివలింగ్ సత్యం గౌడ్ కొప్పునూరు వీరేశం,సురేందర్, వెంకటేష్,కన్నమైన మహేష్,రెడ్డమైన రవి,కొల ఉపేందర్ కొంతం కరుణాకర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

◆ పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక ◆ ఇందిరమ్మ ఇల్ల ఎంపిక లో రాజకీయ జోక్యం లేదు

◆ గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి ◆ అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : 0ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ..ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తె తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని గ్రామాల్లో అందరూ కూర్చొని



అర్హతలో అతిపేదవాడికి ఇల్లు రావాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని

## కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని,అన్నారుఈ పరిశీలనలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# త్వరితగతిన ధాన్యం తరలించాలి

## ✦ కొనుగోలు కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఆవేలి ఘన్పూర్ మండలంలోని కుచాన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు, ముందుగా రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు రైతులతో మాట్లాడటంతో పాటు కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, ఇతర సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

రైతులు తమ పంటలను సులభంగావిక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపారు.రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామి ని దర్శించుకున్న

## : బీసీసీఐ,హెచ్ సి ఏ. పిచ్ క్యూరేటర్ చంద్రశేఖర్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లన్న స్వామిని బి సి సి ఐ, హెచ్ సి ఏ పిచ్ క్యూరేటర్ చంద్రశేఖర్ ఆదివారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న దయతో తెలంగాణ ప్రజలు సుభిక్షం గా ఉండాలని మరియు ఇండియా క్రికెట్ టీమ్ మరిన్ని విజయాలు సాధించి మన ఇండియా కూ మంచి పేరు తేవాలని మరియు మల్లన్న స్వామి దయతో మన సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లే అఫ్ కు చేరుకోవాలని అన్నారు. మల్లన్న స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చంద్రశేఖర్ ని కొమురవెల్లి దేవస్థానం సూపరడెంట్ సురేందర్ రెడ్డి మరియు ఆలయ అర్చకులు మల్లికార్జున్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానంచినారు. ఇట్టి కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం..

### - వర్షానికి వరి ధాన్యం మామిడికాయలు నేలరాలిన వైనం..







రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా ఆదివారం ఈదురుగాలులు రాళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షానికి చాలా చోట్ల చెట్లు నేల కొరిగాయి.ఈ రాళ్ల వానకు వడ్లతో పాటు మామిడికాయలు నేల రాలి పోవడం జరిగింది. నిజాంపేట సబ్ మార్కెట్ యార్డులో రైతులు కల్లాలలో ఆరబోసిన వారి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. ఈ వరి ధాన్యం కాంటాలు ఆలస్యం కావడం వల్లనే రైతులకు నష్టం వాటిల్లిందని రైతుల ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఈ అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని మామిడి తోట రైతులకు నష్ట పరిహార అందించేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ భూమిలో ప్లాట్ల విక్రయాలు

✦ అధికారుల అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లు ✦ పట్టించుకోని మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం
: జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి ✦ రిజిస్ట్రేషన్ లను వెంటనే నిలిపివేయాలి ✦ మున్సిపల్ ఆదాయానికి గండి



జిన్నారం మేజర్ న్యూస్:ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు వెంచర్ల పేరిట ఫ్లాట్లు విక్రయిస్తూ దర్జాగా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, పటాన్చెరు ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 172లో మొత్తం 22.20 ఎకరాలకు సంబంధించి 17.20 ఎకరాల సీలింగ్ భూముల్లో అక్రమంగా ఫ్లాట్లు నిర్మించి అమాయకులకు అమ్ముకుంటున్నారని



ఆరోపించారు.ఈ స్థలంలో గుట్టలు గుంతలు ఉండడంతో నిర్వాహకులు కొనుగోలు చేసి చదును చేశారనీ, హెచ్ఎండిఏ కు వెళితే అనుమతులకు అనేక ప్రక్రియలు ఉంటాయని ఆలోచించి గుంటల్లో కొన్ని ప్లాట్లను విక్రయించడం జరుగుతుందన్నారు. అణాధికార లేఅవుట్ల పేరిట సీలింగ్





ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు,
ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి

భూముల్లో అక్రమంగా క్రయవిక్రయాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దర్జాగా కొనసాగుతున్న ఈ తతంగాన్ని రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు అను మానాలకు తావిస్తుందని అన్నా రు. దాదాపు 419 ప్లాట్లు ఉన్నాయని ఇ ప్పటికే కొన్ని ప్లాట్లు రెవెన్యూ అ ధికారుల అండదండలతో అక్రమంగా ఒక్కొక్క గుంట రిజిస్ట్రేషన్లు చేసి విక్ర యాలు జరుపుతున్నారని తెలిపారు. గతంలోనే ఈ వ్యవహారంపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తూతు మంత్రంగా చర్యలు తీసుకున్నారని, పలుమార్లు ఫిర్యాదులు చేశామని, కనీసం ఇప్పుడైనా సమగ్ర విచారణ జరిపి ఇట్టి ప్రభుత్వ భూమిని కాపాడి మున్సిపల్ ఆదాయానికి గండిపడకుండా చూడాలని పి.లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. అక్రమ రిజిస్ట్రేషన్ ల బాగోతానికి అధికారులు వెంటనే తెరదించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా ఉన్నతాధికారులకు ఈ వ్యవహారంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## పటిష్ట భద్రత నడుమ నీట్ పరీక్ష నిర్వహణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు.

ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టుకున్నట్లు చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు.వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు.మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# లారీ బోల్తా ... కార్లు ధ్వంసం

## - మానవత్వం చాటుకున్నా హరీష్ రావు



సంగారెడ్డి, మేజర్ న్యూస్.....సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడడంతో ఎదురుగా వస్తున్న రెండు కార్లు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు.ఈ దృశ్యాన్ని జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు స్వయంగా చూసి చలించిపోయారు. వెంటనే తన వాహనం ఆపి ప్రమాద స్థలానికి చేరుకుని స్థానికులు, తన సిబ్బంది, నాయకులతో కలిసి బాధితులను కార్ల నుండి బయటకు తీసే పనిలో నిమగ్నమయ్యారుక్షతగాత్రులను తక్షణమే తన వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రమాద స్థితిగతులపై వివరాలు అందించి, తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని సూచించారుప్రమాద స్థలాన్ని సందర్శించిన హరీష్ రావు చూపించిన స్పందన మానవత్వానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు కొనియాడుతున్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని టియుడబ్ల్యూజే వినతి




సంగారెడ్డి, మేజర్ న్యూస్......జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు సంబంధించి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ టెలంగాణా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారుఆరోగ్య పథకం అమలు కాకపోవడంతో పత్రికా జర్నలిస్టులు వైద్యసదుపాయాల కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని టియుడబ్ల్యూజే ప్రతినిధులు మంత్రికి వివరించారు. ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి, త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి సమస్యపై సహానుభూతితో స్పందించినట్లు సమాచారం.

# దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు.భగీరథుడు, కష్టపడి ఏదైనా సాధించగల మనిషి. ఆయనను ఆదర్శంగా తీసుకుని, మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి. ఆయన దీక్ష, సహనం, పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని, మనం కఠోర శ్రమ చేసి, పట్టుదల కలిగి, మన లక్ష్యాలను సాధిద్దాం అని వివరించారుఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం,



బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**– ఇంటింటికి దరఖాస్తు ఫారాల పంపిణీ – పైసా ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కారం**
**– నెల రోజుల్లో దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం – భూభారతిపై అధికారుల ప్రత్యేక శ్రద్ధ :ఆర్డిఓ రవీందర్ రెడ్డి**



కొండాపూర్ మేజర్ న్యూస్:– భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించింది. ఏ ఒక్క భూ యజమానికి ఇబ్బంది కలగకుండా భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం మొత్తం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మండలంలో పర్యటించి గ్రామసభలు నిర్వహించి అక్కడే పరిష్కరించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆర్డిఓ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం తో గర్ పల్లి. అలియాబాద్ గ్రామాలలో ఏర్పాటు చేయబోయే భూభారతి గ్రామసభలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి దరఖాస్తు పత్రాలను ఆదివారం ప్రతి ఇంటికి అందజేశారు. భూమికి సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న కావలసిన జిరాక్స్ పత్రాలను దరఖాస్తుకు జత చేసి గ్రామసభ వద్దకు తీసుకువచ్చి అధికారులకు అందజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. పైసా ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నెల రోజుల్లో భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామ సభలోని ఉంటారు కాబట్టి భూ సమస్యలు ఉన్న అందరూ గ్రామసభలకు వచ్చి సమస్యలను పరిష్కరించుకునేందుకు తప్పనిసరిగా గ్రామసభకు హాజరు కావాలన్నారు. 24 రెవెన్యూ గ్రామాల పరిధిలో మొత్తం 36.611 ఎకరాల భూమి ఉంది. ఇందులో పట్టా భూమి 29.860 ఎకరాలు. ప్రభుత్వ భూమి 6.794 ఎకరాలు. వ్యవసాయే తర భూమి 4.428 ఎకరాలు ఉంది. 15, 000 మంది పట్టాదారులు ఉన్నారు. ధరణి పోర్టల్ ప్రవేశపెట్టిన అనంతరం భూ రికార్డుల్లో నీ సమస్యలను అధికారులు పరిశీలించిన ఇంకా 330 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. భూభారతి చట్టం అమలైన తర్వాత పైలట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలం ఎంపిక చేయడం వల్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భూ



సమస్యలు పరిష్కరించి భూ సమస్యలు లేని మండలముగా కొండాపూర్ ను ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్. ఆర్ ఐ రాజు. రామ్ చందర్. సిబ్బంది ఆంజనేయులు. అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి :ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు మేజర్ న్యూస్....ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్ చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ముఖ్య సలహాదారుడు నర్రా బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు బుచ్చయ్య, ఉపాధ్యక్షులు నర్ర రామారావు, కాసాల యాదయ్య, నాయకులు బంటి, సుధాకర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బోరంచ పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం కురుమ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : అందోల్, నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం కురుమ మండలంలోని శంషోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన నాగభూషణం బోరంచ పోచమ్మతల్లి మొక్కులో భాగంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమం కు రాయికోడ్ మండలంలోని బంధుమిత్రులు భారీగా హాజరై దుందాం గా దావత్ చేసుకొని ఒకరికి ఒకరు
ఆప్యాతతోపలకరించుకొని నాగభూషణం గారి కుటుంబానికి ఆదేవుడు పోచమ్మతల్లి ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో చల్లగా నిండు నూరేళ్లు చూడాలని వచ్చిన ప్రతి ఒక్కరు దీవించారు ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతితులుగా రాయి కోడ్ మండలం మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, తాజా మాజీ మండల విద్య అధికారి అంజయ్య మాజీ సర్పంచ్ ఇటికెపల్లి నవీన్,మిత్రులు, పతురుసబ్,
,నాగ్వర్ సంగన్న, విట్టల్, జహీర్, రాజీవ్, టీవీ 9 కెమెరామ్యాన్,
జంగి శ్రీకాంత్,రాగపూర్ సలీం, రమేష్,యూసుపూర్ చంద్రశేఖర్ రెడ్డి. జర్నలిస్ట్ శేఖర్, రాయికోడ్ శివకుమార్, మాటూర్ పతురుసబ్, నాగ్వర్ మాజీ సర్పంచ్ పాండు, పసియొద్దీన్,విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి, నాగ్వర్ అనిల్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ రాయికోడ్ మండలం అధ్యక్షులు శ్రీకాంత్, రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాయిపల్లి కృష్ణ, పెద్దలోడి మొగులన్న, బంధువులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన ప్రతి ఒక్కరికి అందోల్ నియోజకవర్గం





కురుమ సంగం ఉపాధ్యక్షులు నాగభూషణం కురమ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిప్యారు

# ఉపనయన మహోత్సవంలో పాల్గొన్న

**ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని గురుపంతులు కుమారుని యొక్క ఉపనయన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుడీని ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దానం శంకర్ సెట్ మాజీ కౌన్సిలర్ లు వివేకానంద హనుమాన్లు పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి సతీష్ సెట్, మాణిక్ ప్రభు సెట్ తదితరులు పాల్గొన్నారు .

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ పిఏసిఎస్ చైర్మన్ గంగారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు పండరి నాయకులు నరసింహ గౌడ్ గంట విటల్ సాయిబాబా సాయిరాం పండరి విష్ణువర్ధన్ రెడ్డి రఘులు గౌడ్ వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస కూల్ వాటర్ ప్లాంట్ కొరకు ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని బాల వికాస వాటర్ ప్లాంట్ను ఆధునికరించడానికి అలాగే కూల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ వంతు సహాయంగా ప్రముఖ సంఘ సేవకులు చలమేటి భాగ్యలక్ష్మి–నరేందర్ రూ.21,111 విరాళంగా అందించారు. గ్రామ అభివృద్ధికి సామజిక సేవ కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూల్ వాటర్ ప్లాంట్ కొరకు దాతలు ముందుకు రావాలని బాలవికాస వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జీడి తిరుపతి గౌడ్, జిపి స్వామి, వినయ్ గౌడ్, బట్ట మహేష్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం - పాల్గొన్న టీజిఐఐసి ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని సూరారం గ్రామంలో ఆదివారం నాడు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి టిజిఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, మాకధూమ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న, ఒగ్గ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నవీన్, మధుకర్ రెడ్డి, అలాగే మండలంలోని తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, సూరారం నాయకులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కష్టజీవులకు అండగా ఎర్రజెండా : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్



మద్దూర్/మేజర్ న్యూస్ : కష్టజీవులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. ఆదివారం మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో బోడ కరుణాకర్ అధ్యక్షతనగా నిర్వహించిన మూడవ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి బడా కార్పొరేట్ సభ్యులకు అనుకూలంగా చట్టాలను మల్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. రికార్డితే కాని డొక్కాడని హమాలీ కార్మికులు ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎగుమతులు దిగుమతులు చేయాలన్న హమాలి కార్మికులే కీలకమని అన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలపై సిపిఐ కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా బోడ కరుణాకర్, సహాయ కార్యదర్శిగా నిమ్మల శ్రీకాంత్, పెంబర్తి సుధాకర్, కోశాధికారిగా ఎర్రం మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా డియ్య రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఇమ్మడి కిష్టయ్య, చామంతుల నరసింహులు, పెసర రాజు, గడిపే మల్లయ్య, ఎర్ర ప్రవీణ్, బియ్య బీరయ్య, నిమ్మల అనిల్, గడిపే సుమన్, గోరకంటి కుమార్, దండు కరుణాకర్, లతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు ఏరి భూమయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-21,10వ తరగతి విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని వారు ఆనందడానికి అవధులు లేకుండా పోయాయి.ఆనాడు పాఠశాలకు వెళ్ళిన మధుర ఆజ్ఞాపకాలను గుర్తు తెచ్చికొని సంతోషంగా గడిపారు.ఈకార్యక్రమనికి విద్య బుద్దులు నేర్పినా గురువులను సాదరంగా ఆహ్వానించారు.జైరాం రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,ఎండీ యూసుఫ్ తయార్ ఖాన్ ఎంఈఓ బచ్చలి సత్తయ్య కురెల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈసందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,25 సంవత్సరాల తర్వాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.పట్టుదలతో క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యా బోధన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమవంతుగా గురువులను గౌరవిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు ఈ కార్యక్రమంలో 2000- 2001 పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వాల మెడలు వంచాలి

**- ఆదాయ వనరులు పెంచకుండా పన్నుల భారం పెంచుతున్న కేంద్రం - సమస్యల పరిష్కారం సిఐటియు ఎర్రజెండా తోని సాధ్యం : సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు**




రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని , కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాల మెడలు వంచాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. సిఐటియు జిల్లా మహాసభలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి అధ్యక్షతన రెండవ రోజు రామాయంపేటలో అట్టహాసంగా జరిగాయి. ముందుగా పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మహేష్ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమ పథకాలపై కోత విధిస్తున్నారని ఆరోపించారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండడం దుర్మార్గమన్నారు. నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, జివిస్టి పేరుతో సామాన్యులపై పన్నుల భారం వేస్తున్నారన్నారు.మన ఆదాయాలు పెంచకుండా, మన సొమ్మును పన్నుల పేరుతో కొల్లగొడుతున్నారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ సమస్య దేశంలో తీవ్రంగా పెరిగిందని, నూటికి 90% మంది అసంఘటిత కార్మికులుగానే ఉన్నారన్నారు. కేంద్రంలోని మోడీ కార్మికుల కోసం ఏమీ చేయలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎన్నుకుంటే, ఎన్నికల అప్పుడు ఎన్నో హామీలు ఇచ్చి, హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బీడీ కార్మికులు ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ కూడా, జీవనం కోసం ఆ వృత్తిని కొనసాగిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు. కుటుంబానికి ఆదాయం 178 రూపాయలు సరిపోతుందని కేంద్రంలోని మోడీ అంటే, ఇక్కడ కార్మికులకు వేతనాలు పెంచాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం దానిని ఖండించకుండా తప్పించుకుంటుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంగటిత రంగాల కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో రాష్ట్రాలలో వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేశారని , తెలంగాణలో కూడా కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, ఇప్పటికీ అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మన సమస్యలు పరిష్కారం అవ్వాలంటే పోరాటాలే మార్గమన్నారు. అంగన్వాడి ఉద్యోగులు వేసవి సెలవులు కావాలంటే, సెలవులు ఇచ్చామని చెప్తూ జీవోలో మాత్రం, సెంటర్ తెరిచి ఉండాలని తిరకాసు పెట్టారన్నారు. ఆశా వర్కర్లు పోరాడగా పెంచిన వేతనాలను, ఇప్పటికీ వారికి ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఒక తండ్రి బిడ్డను గుండెలో పెట్టుకున్నట్టుగా, సిఐటియూ ఎర్రజెండా కార్మికులను గుండెల్లో పెట్టుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుందన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్న నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ కు సేవ చేస్తున్న మోడీ ప్రభుత్వం మీద , ఈ నెల 20 న సమ్మెతో కేంద్రంపై యుద్ధం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడుతున్నాయన్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్న, ఉచిత బస్సు మినహాయించి ఏ సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాడే ఏకైక సంఘం సిఐటియు ఎర్రజెండా అని అన్నారు. పోరాటాలను నిర్వీర్యం చేసేందుకు కులాలను, మతాలను వాడుకునే అవకాశం ఉంటుందని, ఆ పరిస్థితులను గమనించి మనం ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

అన్ని రంగాల వారి సమస్యల పరిష్కారానికి సిఐటియు కృషి-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం

అన్ని రంగాలు , అన్ని తరగతుల సమస్యల పరిష్కారానికి సిఐటియూ పనిచేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె గురించి విస్తృతంగా ప్రతి ఒక్కరు ప్రచారం చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాని ఉపయోగించుకొని ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో చేసిన తీర్మానాలన్నింటి పైన, ప్రణాళిక ప్రకారం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మే 20 న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికుల పొట్టగొడుతున్న కేంద్ర ప్రభుత్వం-బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాలస్వామి బీడీ కార్మికుల సౌకర్యాలు అన్ని రద్దు చేయడం, బీడి కార్మికుల పొట్ట కొట్టడమేనని బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాలస్వామి అన్నారు. కార్మికుల పీఎఫ్ డబ్బులు కట్టయిన వాటి నుండి పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వాలు, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు.కార్మికుల నిధి డబ్బులు షేర్ మార్కెట్లో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల వసురు తగులుతుందన్నారు. ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే మధ్యాన్ని ప్రోత్సహించి, లక్షలాది మంది జీవనాధారమైన బీడీలను అనారోగ్యమనే కారణంతో నిర్లక్ష్యం చేయడం అన్యాయం అని అన్నారు. వికలాంగుల పెన్షన్ పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది అని ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి యశోద అన్నారు. పోరాటాలు చేస్తేనే హక్కులను సాధించుకోగలుగుతామని ,కార్మిక చట్టాల రద్దు, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గపు చర్య అని, కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు జెండానే అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సర్దార్ అన్నారు.కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉంటుందని సంగారెడ్డి సిఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, మహేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు నాగరాజు, లాహెర్, నాగిరెడ్డి, ఆసిఫ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లేశం తో పాటు పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక మాత కళ్యాణ మహోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని పెద్దాపురం గ్రామంలో శ్రీ రేణుక మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు రేణుక మాత కళ్యాణం అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. రేణుక మాత కళ్యాణ మహోత్సవానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుకా మాత కళ్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. కళ్యాణం అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మండల అధ్యక్షులు సిద్దన్న, సత్యనారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ సమావేశంలో రసాభాస: కార్యకర్తల ఆగ్రహం చెలరేగింది



సంగారెడ్డి, మేజర్ న్యూస్...సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన డీసీసీ సమావేశం ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరమ్మ కమిటీల్లో తమకు ప్రాధాన్యత లేదంటూ పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని రసాభాసగా మార్చారు.విషయం వివరాలలోకి వెళ్తే, మంత్రి దామోదర రాజనర్సింహ, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, పార్టీ పరిశీలకుల సమక్షంలో సమావేశం కొనసాగుతుండగా, కొందరు అసంతృప్త కార్యకర్తలు ఒక్కసారిగా నిరసనకు దిగారు. “సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్నాం... కానీ నేడు గుర్తింపు దక్కడం లేదు” అని వారు మండిపడ్డారు.పరిగి ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌చార్జి రామ్మోహన్ రెడ్డి ప్రసంగిస్తున్న వేళ, కొందరు కార్యకర్తలు బీఆర్ఎస్ నేతలకే ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతలు వారిని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ సమావేశం గందరగోళంగా మారింది.ఈ ఘటన పార్టీ అంతర్గత సంఘటనా సమస్యలను వెలికితీస్తూ, స్థానిక నాయకత్వానికి సవాల్‌గా మారింది. అధిష్టానం దీనిపై దృష్టి పెట్టాలని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.



# కాంగ్రెస్ వాళ్ళకేనా ఇందిరమ్మ ఇల్లు..?

**- అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు - మిరుదొడ్డి ఏసీబీ అంశం పై విచారణ చేయాలి - ఐకేపీ కొనుగోళ్లపై నిర్లక్ష్యం ఏలా?**
**- దుబ్బాకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక మేజర్ న్యూస్: అర్హులకు అందాల్సిన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో అవినీతి ఆశ్రీత పక్షపాతం రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక క్యాంప్ కార్యాలయం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి సీఎం ఆర్ ఎప్ చెక్కులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికే ఇస్తున్నామని అనర్హులకు ఇస్తే రద్దు చేస్తామన్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు కోటలు దుంకుతున్నాయని చేతల్లో వైఫల్యం చెందారన్నారు. కాంగ్రెస్ నాయకులతో కూడిన ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయడమే అవినీతి అశ్రీత పక్షపాతం కు ఆస్కారం ఏర్పడిందన్నారు.
ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు గ్రామాల్లో తిరుగుతూ బి ఆర్ ఎస్ బీజేపీ కార్యకర్తలకు మొండి చేయి చూపిస్తూ కాంగ్రెస్ వాళ్లనే ఎంపిక చేస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడుతున్నారని పిర్యాదులు వొస్తున్నాయన్నారు. కెసిఆర్ హయాంలో రైతు బందు రైతు బీమా కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్ పింఛన్ లు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తదితర పథకాలకు రాజకీయాలకు సంబంధం లేకుండా కాంగ్రెస్ బీజేపీ వాళ్లకు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.
అర్హులైన వారికి అన్యాయం జరిగితే నియోజకవర్గ స్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందాన్నారు. అవగాహనా గురుంచి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు.
మిరుదొడ్డి ఏసీబీ దాడులపై విచారణ చేయాలి.
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.
మిరుదొడ్డి లో ఏసీబీ దాడులలో ఒక హెూమ్ గార్డ్ రూ: 10 వేలు లంచం తీసుకోవడంపై అనుమానాలున్నాయని ఉన్నత అధికారుల పాత్రపై సిద్దిపేట కమీషనర్ విచారణ చేపట్టాలని కోరారు..వరి ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్నాయని అకాల వర్షాలు కురుస్తుండటంతో రైతులు హరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి కొను గోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఆయనతో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన యూజీ నీట్ పరీక్షలు

**- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి**





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో యూజీ నీట్ 2025 పరీక్ష ఆదివారం రోజున ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. మొత్తం 883 మంది అభ్యర్థులకు గాను 857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 26 మంది గైర్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మరియు జిల్లా అదనపు కలెక్టర్ నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి గరీమా అగ్రవాల్ లు వేరువేరుగా పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నీట్ పరీక్షను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు పరీక్ష కేంద్రాలలో సిద్దిపేట మరియు గజ్వేల్ ఆర్డీవోలను డ్యూటీ మెజిస్ట్రేట్లు గా నియమించి పర్యవేక్షించడం జరిగిందని అదేవిధంగా అడిషనల్ డిసిపి మరియు సిద్దిపేట ఏసీపి నేతృత్వంలో సెక్యూరిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష విజయవంతంగా ముగిసిందని పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అధికారులకు అందరికీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు..

# నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదం

కొండాపూర్ మేజర్ న్యూస్:- జాతీయ రహదారి 44 పెద్దాపూర్ సమీపంలో కట్టెల లోడు తో వెళుతున్న లారీ బోల్తాపడడంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. అదే సమయానికి జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావు. ఆగి తన సిబ్బంది స్థానికుల సహాయంతో బాధితులను కారు నుండి బయటకు తీసి ఆసుపత్రికి పంపించాడు. జిల్లా కలెక్టర్. ఎస్పీ లతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను వివరించి అవసరమైన వైద్య సహాయం అందించాలని తెలిపారు .

# నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించి నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఆదివారం నారాయణఖేడ్ నుండి వయా బోరంచ మీదుగా కంకొల్ వరకు నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా నారాయణఖేడ్ పట్టణం నుండి బోరంచ వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల లో 18 నూతన ఆర్టీసీ బస్సులను నియోజకవర్గానికి తీసుకువచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని జూన్ నెలలో మరో 10 నూతన బస్సులను నారాయణఖేడ్ నియోజకవర్గనికి తీసుకొచ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలగాకుండా చూసుకుంటామని ఈ మే-రకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని కూడా ఈ విషయం చెప్పడంతో వారు కూడా తప్పక బస్సులను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అవసరమైన అన్ని రూట్లలో ప్రయాణికు అవసరాల అనుగుణంగా బస్సులు నడిపే చర్యలు తీసుకుంటున్నామని డ్రైవర్ల కొరత ఉన్నందున పది మంది కొత్త డ్రైవర్లను నియమింపజేశమని మరియు సిబ్బంది నియామకనికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు, ప్రయాణికులు కూడా ఆర్టీసీ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం బస్సులో ప్రయాణించి మహిళా సోదరీమణులతో మాట్లాడి ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని వారిని అడగగా సౌకర్యం మాకు ఎంతో గాను ఆనందంగా ఉందని ఉచిత బస్సు వలన మాకు ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు గతంలో మేము ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సు చార్జీలు లేక ఎక్కడికి వెళ్లే వాళ్ళము కాదని ఎవరైనా ఆస్పత్రిలో చేరిన మా బంధువులను కానీ మా తల్లిదండ్రులను గాని చూసేందుకు కానీ మా పిల్లలు హాస్టల్లో చదువుతుంటే వారిని చూడడానికి కానీ బంధువుల శుభకార్యాలకు కానీ బస్సు లో వెళ్లేందుకు డబ్బులు లేక ఎన్నోసార్లు బాధపడే వారమని ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పాలనలో మహిళల పట్ల గౌరవంతో మహిళల కోసం ఉచిత బస్సును ఏర్పాటుచేసి మేము ఎక్కడికి వెళ్లినా ఆనందంగా వెళ్లి మా కుటుంబ సభ్యులతో సుఖవంతమైన జీవితం గడుపుతున్నామని ఎమ్మెల్యే తో మహిళలు చెప్పుకొచ్చారు బోరంచ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆలయ నిర్వాహకులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు.





అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండదని అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి అఖిలేష్ రెడ్డి హనుమాన్లు భూమయ్య, విష్ణువర్ధన్ రెడ్డి సంజీవరెడ్డి మరియు బోరంచ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - 1989-1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ విద్యార్థులు



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1989–1991 ఇంటర్మీడియట్ బ్యాచ్ సుదీర్ఘంగా 35 సంవత్సరాల తర్వాత సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా అందరినీ ఏకం చేసి ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గజ్వేల్ ఒక ప్రైవేట్ బాంకిట్ హాల్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాటి విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సవంగా గడిపారు. ఒకే వేదికపై గురువులతో కలిసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. కళాశాలలో బోధించిన గురువులను ఘనంగా శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు రాంచందర్ జి, నాగేశ్వరరావు, ఇంటర్మీడియట్ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు వెళ్లి వస్తూ తీవ్ర గాయాలు – చికిత్స పొందుతూ మృతి

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి





గజ్వేల్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లివస్తుండగా, ఒకరు తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన చాకలి కనకయ్య (36) (బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త) గత ఆదివారం వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లి వస్తుండగా, రాత్రి సమయంలో హుస్నాబాద్ వద్ద త్రాగునీటి కోసం కిందికి దిగగా వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కనకయ్య తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో ఆయనకు అక్కడే ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గత వారం రోజులుగా అక్కడ ఆయన చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు బార్య సౌజన్య, ఇద్దరు చిన్న పిల్లలు శాన్విక, హన్విక ఉన్నారు. అయితే ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ సంతోష వెంకటేష్ గజ్వేల్ లోని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దృష్టికి తేగా, వారు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ 15 వేల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకయ్య మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి క్రమశిక్షణ గల కార్యకర్తను పార్టీ కోల్పోయిందని, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి ఆదుకోనున్నట్లు వివరించారు.

## రాణే పరిశ్రమలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియుని గెలిపించండి

### – చుక్క గుర్తుకు ఓటేయండి - సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్ మేజర్ న్యూస్ : మే 7న రాణే పరిశ్రమలో జరుగు కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియును చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. రాణే బ్రేక్ లైనింగ్ యూనియన్ సిఐటియు కార్యకర్తల సమావేశం లో దువ్వాల బిక్షపతి అధ్యక్షతన పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణే పరిశ్రమలో సిఐటియు నాయకత్వంలో మంచి వేతన ఒప్పందాలను, 10 వెలకు పైగా వేతన ఒప్పందం, జిఎంసి, జిపిఏ లాంటి మంచి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఇతర సంఘాలు కార్మికులను కులం, మతం పేరుతో విభజించి కార్మికుల మధ్య అనైక్యత సృష్టించి యజమానియాలకు అనుకూలంగా వ్యవహరించడం జరిగిందని అన్నారు. కార్మికులను భయభ్రాంతులను గురిచేసి పదవులు ఉండాలని ఆలోచన తప్ప కార్మికుల శ్రేయస్సు లేదని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కోడులకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 20న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తే, బిఎంఎస్ సంఘం మాత్రం కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తూ కార్మిక కోడులకు మద్దతు తెలియడం జరుగుతుందని, 12 గంటల పనికి విధానంకు మద్దతు చేస్తుందని అన్నారు. కార్మికులు, పరిశ్రమ నిర్వచనం మార్చి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయకుండా రూల్స్ ఉన్నాయని అన్నారు. కార్మిక శాఖ అధికారులను ఇన్స్పక్టర్ల మార్చి వారికి ఉన్న అధికారాలను తొలగించడం జరిగిందని




అన్నారు. కార్మికులు సమ్మెలు పోరాటం చేస్తే జైల్లో వేసే విధంగా, యజమాన్యాలు తప్పుడు పద్ధతిలో వ్యవహరించిన జరిమానా విధించే విధంగా చట్టాలు తయారు చేసింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, యజమాన్యాల అనుకూలంగా ఉన్న బిఎంఎస్ సంఘాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఆర్బిఎల్ పరిశ్రమలో అంతర్గతంగా, బయట సిఐటియుకు బలమైన నాయకత్వం ఉందని కార్మికులందరూ వినియోగించుకుని 4వ సారి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ మల్లయ్య నర్సింలు, వెంకట్రావు, రవికుమార్, రంగారెడ్డి, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ లో వనగండ్ల వర్షం - రోడ్లపై ఏరులై పారిన వనగండ్లు

### - ఇబ్బందులు పడ్డ వాహనదారులు

అమీన్ పూర్ మేజర్ న్యూస్... వేడితో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కొంత అహలదాని అందించిన వర్షం వడగండ్లు పడడంతో చిన్న పెద్ద తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ నవ్య చౌరస్తా కిష్టారెడ్డిపేట లో భారీ వనగండ్ల వర్షం ఆదివారం మధ్యాహ్నం సమయంలో దంచి కొట్టింది.రోడ్డుపైన వెళ్లే వాహనదారులు ఇక్కట్లు పడ్డారు వర్షం ఒక్కసారిగా రావడంతో అక్కడక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగింది వడగండ్లతో వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆపడంతో ట్రాఫిక్ సద్మను అయిన తర్వాత వెళ్లిన వాహనదారులు.



## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ జన్మదిన వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పటేల్ జన్మదిన సందర్భంగా ఈరోజు ఆదివారం నాడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సదాశివపేటలో శివరాజ్ పాటిల్ గారికి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, రేజింతల్ సత్యనారాయణ మరియు కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు మరియు టిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి బాలమణి, ఏ మల్లేశం





రామాయంపేట మేజర్ న్యూస్ : సిఐటియూ జిల్లా అధ్యక్షురాలిగా బి బాలమణి, కార్యదర్శిగా ఏ మల్లేశం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మహాసభలలో భాగంగా ఆదివారం సిఐటియు నూతన జిల్లా కమిటీని, రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బి బస్వరాజు, ఏ మహేందర్ రెడ్డి, కే నాగరాజు, కే అన్నపూర్ణ, సహాయ కార్యదర్శులుగా కే నాగేందర్ రెడ్డి, ఎండి ఆసిఫ్, సిహెచ్ శారద, జే సంతోష్, కోశాధికారిగా కే నరసమ్మ, తో పాటు మరో పదహారు మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## గజ్వేల్ మున్సిపాలిటీలో బిజెపి గెలుపు ఖయం

### - బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్
### - మున్సిపాలిటీలో పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశం
### - ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుల క్రియాశీలక నాయకుల సమావేశం గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశ ముఖ్య అతిథులుగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ ప్రభారి మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య, సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గజ్వేల్ మున్సిపాలిటీలో బీజేపీ గెలుపు ఖయం అని మున్సిపాలిటీ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో చెప్పారు. అదే విధంగా ప్రతి వార్డులో బిజెపి గెలుస్తుందని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ బూటకపు హామీలను ప్రజలు గమనించి రెండు పార్టీలను బంగాళాఖాతంలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి మోర్చాల జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్, మార్కంట్టి ఏగొండ, ఆలేటి సుమతి పట్టణ పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.